<u>పత్రికా ప్రకటన</u>

రహదారులు & భవనముల శాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వర రావు గారు ఈ రోజు 25-07-2018 ఉదయం 10.00 గం.లకు. జాతీయ నిర్మాణ అకాడెమి (నాక్) ప్రధాన కార్యాలయంలో **వృతి నైపుణ్యాభీ వృద్ధి తర్ఫీధు సమావేశం జరిగింది**. ఈ సమావేశం లో చీఫ్ సెక్రెటరీ శైలేంద్ర కుమార్ జోషి గారు, శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీ సునీల్ శర్మ గారు, న్యాక్  డైరెక్టర్ జనరల్ శ్రీ కే. భిక్షపతిగారు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి గారు భవిష్యత్తు ఇంజినీర్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ

ఇంజనీరు ఉద్యోగార్థులకు, నిరుద్యోగ అభ్యర్థులకు ఎంతో ఉపయుక్తమైన ఈ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులకు రెండు విభాగాలతో అందించటమైనది.

1. కన్స్ట్రక్షన్ మానేజ్ మెంట్
2. క్వాంటిటీ సర్వే

ఈ రెండు కోర్సులను జే.ఎన్.టి.యు. యునివర్సిటి హైదరాబాద్ వారి సౌజన్యంతో అందించటం జరుగుతుంది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి ఈ యొక్క నైపుణ్యాభీ వృద్ధి కోర్సు ప్రతి ఏటా ఎంతో మంది విద్యార్థులకు అంధిస్తున్నాము. గత నాలుగు సంవత్సరల కాలంలో 180 మంది నిరుధ్యోగులకు ఈ వృత్తి నైపుణ్య కౌశల తర్ఫీదును అందించి, అందరికి ఉద్యోగాలను కల్పించడమైనది. సుమారు 160 మందికి ఈ వరకే ఉద్యోగాలలో నియుక్తులు అయినారు.

నేరుగా వృతి కళాశాలల నుండి నియుక్తులైన సదరు ఉద్యోగార్థులు మా యొక్క న్యాక్ ప్రాంగణంలో వృత్తి నైపుణ్య కౌశల తర్ఫీదును పొంది, ఉద్యోగాలను సమర్ధవంతంగా నిర్వర్తించేల చక్కటి భోదనలను చేయించటం జరుగుతున్నది.

ప్రభుత్వ శాఖలలోని సమర్థులైన అధికారులు ఇతర కాంట్రాక్ట్ సంస్థలలోని నిపుణులు, కన్సల్ట్ టెంట్లు ఇక్కడ భోదనలు గావించి, ఉద్యోగార్థులకు చక్కటి నైపుణ్యాలను భోధించుట ఎంతో గర్వించదగ్గ విషయం.

ఈ సంవత్సరం న్యాక్ సంస్థ 80 మంది ఉద్యోగార్థులను ఎంపిక చేసి వారికి శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నది. ఈ విధంగా వృత్తి నైపుణ్యాలను భోధించి న్యాక్ సంస్థ భారత దేశంలోనే అగ్రగామిగా నిలచింది.